


సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ సన్నాహాలు


# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 24 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- బుధవారం 24 జనవరి 2024





అయోధ్యలో తొక్కిసలాట, కిటకిటలాడుతున్న పుణ్యక్షేత్రం






## శ్రీరాముని 'చరణామృతాన్ని'

# ప్రధాని విడిగా అడిగారు

### ■ మోడీ 11 రోజుల దీక్ష విరమణపై సంత్ వివరణ

**పిసిడబ్ల్యూ న్యూస్/న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం శ్రీరాముని 'చరణామృతాన్ని' తనను 'విడిగా' అడిగారని శ్రీ రామ్ జన్మభూమి తీర్ధ క్షేత్ర కోశాధికారి గోవింద్ దేవ్ గిరి మహరాజ్ మంగళవారం వెల్లడించారు. అయోధ్య రామ్ మందిరంలో 'ప్రాణ ప్రతిష్ఠ' అనంతరం తన 11 రోజుల అకుంఠిత నిరశన దీక్షను విరమించేందుకు ప్రధాని మోడీకి ఆయన 'చరణామృతాన్ని' అందజేశారు. '(ఆయన దీక్ష విరమణకు) మేము నీటిలో కొన్ని నిమ్మ రసం చుక్కలతో తేనె కలిపి ఆయనకు ఇవ్వవలసి ఉంది' అని గోవింద్ మహరాజ్ ఒక వార్తా సంస్థతో చెప్పారు. 'ఆ సమయంలోనేను ఒక తల్లిలా భావించాను. నా కుమారుని దీక్ష విరమణకు ఆయనకు అందజేస్తున్నాననే భావన నాకు కలిగింది' అని గోవింద్ తెలిపారు. ప్రధానిని మూడు రోజుల నిరశన దీక్ష పాటించవలసిందిగా ప్రధానిని కోరినట్లు, కానీ ఆయన 11 రోజుల దీక్ష పూర్తి చేయాలని నిశ్చయించినట్లు గోవింద్ సోమవారం తన ప్రసంగంలో తెలియజేశారు. 'రోజుకు ఒకసారి ఆహారం తీసుకోవలసిందిగా ఆయన (ప్రధాని మోడీ)ని మేము



కోరాం. కానీ దీక్ష సమయంలో ఘన ఆహారం తీసుకో రాదని నిశ్చయించుకున్నారు' అని గోవింద్ తెలిపారు.

## ఫిబ్రవరి నుంచి తెలంగాణలో ఫ్రీ కరెంట్: మంత్రి కోమటిరెడ్డి



**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్ :** రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని కేసీఆర్ సర్వనాశనం చేశారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కెసిఆర్.. విద్యుత్ శాఖకు డబ్బులు చెల్లించకపోవడంతో డిస్కంలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయని విమర్శించారు. మంగళవారం గాంధీభవన్ లో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సమావేశమైంది. ఈ సమావేశం అనంతరం మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ..ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో కాదు.. వారం రోజుల్లోనే అమలు చేసేవాళ్లమని.. కేసీఆర్, రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడం వల్ల కొంత సమయం తీసుకున్నామని తెలిపారు.ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలు చేస్తున్నామని.. వచ్చే నెల ఫిబ్రవరి నుంచి ఉచిత కరెంట్ ను అమలు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. 200 యూనిట్ల వరకు ప్రజలందరికీ ఫ్రీ కరెంట్ ఇస్తామని తెలిపారు. దాంతోపాటు రూ.500లకే గ్యాస్ సిలిండర్లను కూడా ఇవ్వనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి చెప్పారు.

## ఆదాయం పెంచండి .. ఆర్టీసీలో ఖర్చులు తగ్గించండి : డిప్యూటీ సీఎం ఆదేశం



**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్ :** రవాణా శాఖకు అదనపు ఆదాయం వచ్చేలా వినూత్న మార్గాలను అన్వేషించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం రవాణా, బీసీ సంక్షేమ శాఖల పద్దులపై సచివాయంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో అంచనాలు ఎక్కువగా ఉన్నాయని, మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నింటినీ నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 'మహాలక్ష్మి' పథకంతో ప్రభుత్వం ఆర్టీసీని ఆర్థికంగా ఆదుకుంటున్నదని చెప్పారు. రవాణా శాఖ పనితీరు ఇంకా మెరుగుపడాలని, అంతర్గత ఆదాయ వనరులు పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సూచించారు. కార్పొరేషన్ నష్టాలను తగ్గించేందుకు ఆర్టీసీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఖర్చులను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, మెట్రోరైలు తరహాలో ఆదాయం వచ్చే మార్గాలను అన్వేషించాలని కోరారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేశారు.

### మహాలక్ష్మి పథకం వల్ల కొత్త బస్సుల కొనుగోళ్లు

మహాలక్ష్మి పథకం వల్ల కొత్త బస్సులు కొనుగోలు చేయల్సిన అవసరం ఏర్పడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీలో నియామకాలు చేపట్టాలన్న డిమాండ్ కూడా ఉన్నదన్నారు. వెనుకబడిన తరగతుల వారి కోసం ప్రతి జిల్లాలో స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీసీ గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటుచేయాలని, ఓవర్సిస్ సాలర్ షిప్‌ల సంఖ్య పెంచాలని డిప్యూటీ సీఎంను కోరారు.


## కరోనాతో ముగ్గురు మృతి



**పిసిడబ్ల్యూ న్యూస్/న్యూఢిల్లీ :** దేశంలో తాజాగా 236 కరోనా కేసులు నమోదయ్యాయి. క్రియాశీల కేసులు 2,031 వరకు నమోదయ్యాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ మంగళవారం వెల్లడించింది. గత 24 గంటల్లో కర్ణాటక నుంచి ఒకరు, పశ్చిమబెంగాల్ నుంచి ఇద్దరు కరోనాతో ప్రాణాలు కోల్పోయారు. మొత్తం క్రియాశీల కేసుల్లో 92 శాతం మంది ఇంటివద్దనే ఐసొలేషన్‌తో కోలుకున్నారని అధికారులు తెలిపారు. కొత్త వేరియంట్ జెఎన్.1 ఎలాంటి అసాధారణ వ్యాప్తి కాలేదని, అలాగే ఏ ఒక్కరూ ఆస్పత్రి పాలు కాలేదని అధికార వర్గాలు వివరించాయి. ఇప్పటివరకు కరోనా నుంచి 4.4 కోట్ల మంది కోలుకోగా, రికవరీ రేటు 98.81 శాతంగా నమోదైంది. ఇంత వరకు 220.67 కోట్ల వ్యాక్సిన్ డోసులు పంపిణీ అయ్యాయి.

## రామ్ లల్లా పేరు ఇక 'బాలక్ రామ్'

### - విగ్రహం రూపు దృష్టా ఆ పేరు నిర్ణయం



**పిసిడబ్ల్యూ న్యూస్/అయోధ్య :** సోమవారం (22న) అయోధ్యలోని బృహత్ ఆలయంలో ప్రాణ ప్రతిష్ఠ జరిగిన కొత్త రామ్ లల్లా విగ్రహాన్ని ఇక మీదట 'బాలక్ రామ్'గా పిలవనున్నారు. నిల్చున్న స్థితిలోని ఐదు సంవత్సరాల బాలుని దైవ స్వరూపానికి ఆ పేరు ప్రతీకగా ఉంటుంది. '22న ప్రాణ ప్రతిష్ఠ జరిగిన శ్రీరాముని విగ్రహానికి 'బాలక్ రామ్'గా నామకరణం చేయడమైంది. శ్రీరాముని విగ్రహానికి 'బాలక్ రామ్'గా పేరు పెట్టడానికి కారణం ఆయన ఒక బాలుని పోలి ఉన్నారు.ఆ బాలుని వయస్సు ఐదు సంవత్సరాలు' అని ప్రాణ ప్రతిష్ఠ వేడుకతో సంబంధం ఉన్న అర్చకుడు అరుణ్ దీక్షిత్ తెలియజేశారు. 'నేను మొదటిసారి విగ్రహాన్ని చూసినప్పుడు నేను ఉత్సుకతకు లోనయ్యాను. నా కళ్ల వెంబడి నీళ్లు కారసాగాయి. ఆ సమయంలో నేను పొందిన అనుభూతినివివరించడం నా శక్యం కాదు' అని ఆయన చెప్పారు. వారణాసికి చెందిన ఆ అర్చకుడు ఇంత వరకు 50, 60 ప్రాణ ప్రతిష్ఠలు నిర్వహించారు. 'నేను ఇంత వరకు నిర్వహించిన ప్రాణ ప్రతిష్ఠలు అన్నిటిలోకి ఇది అత్యంత అలౌకికం, సర్వోన్నతమైంది' అని ఆయన తెలిపారు. తాను విగ్రహాన్ని తొలిసారి ఈ నెల 18న చూసినట్లు దీక్షిత్ చెప్పారు.

## మీ చర్యలతో మా యాత్రకే లబ్ధి: రాహుల్



**పిసిడబ్ల్యూ న్యూస్/గువాహటి:** అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చర్యలతో తమ పార్టీకి విశేష ప్రచారం దక్కుతోందని, తద్వారా భారత్ జోడో న్యాయ యాత్రకు లబ్ధి చేకూరుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. మంగళవారం నాడిక్కడ ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అస్సాంలో ఇప్పుడు న్యాయ యాత్ర ప్రధాన అంశంగా మారిందని ఆయన చెప్పారు. ఆలయంలోకి, యూనవర్సిటీలోకి ప్రవేశించకుండా తనను అడ్డుకోవడం, తన పాదయాత్రను నిరోధించడం వంటివి వేధింపు చర్యలని, ఇటువంటి వేధింపులకు తాము బెదిరేది లేదని రాహుల్ తెలిపారు. భాగస్వామ్యం, యువతకు, కార్మికులకు, మహిళలకు, రైతులకు న్యాయం లభించడం వల్ల దేశంలో ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని ఆయన అన్నారు.

### రాహుల్‌పై కేసు నమోదుకు సిఎం ఆదేశం

కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా మంగళవారం గువాహటిలో పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య ఘర్షణ చెలరేగింది. కాంగ్రెస్ కార్యకర్తలను రెచ్చగొట్టినందుకు రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయవలసిందిగా అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ రాష్ట్ర డిజిపిని ఆదేశించారు. రాహుల్ గాంధీ యాత్ర నగరంలోకి ప్రవేశించకుండా పోలీసులు అడ్డుకోవడంతో కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్ర నిరసన తెలిపారు. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను ధ్వంసం చేసి పోలీసులతో వాగ్వాదానికి దిగారు.కాంగ్రెస్ కార్యకర్తలు ముందుకు సాగకుండా పోలీసులు బలప్రయోగం చేశారు. ట్రాఫిక్ జాంలు ఏర్పడకుండా నివారించడానికి యాత్రను నగరంలోకి అనుమతించబోమని అంతకుముందు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఖానాపారాలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకుని రాహుల్ గాంధీకి డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. బారికేడ్లను పగులగొట్టి తాము విజయం సాధించామంటూ అస్సాం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ జితేంద్ర సింగ్ వ్యాఖ్యానించారు. సోమవారం మేఘాలయాలోకి ప్రవేశించిన న్యాయ యాత్ర చివరి విడతగా అస్సాంలోకి మంగళవారం తిరిగి ప్రవేశించి గువాహటి నగర శివార్ల మీదుగా ప్రయాణిస్తుంది. అస్సాంలో గురువారం వరకు న్యాయ యాత్ర కొనసాగుతుంది.

PCW తెలుగు దినపత్రిక
బుధవారం 24 జనవరి 2024

# రండి... దీవించండి...!

**- మంత్రి పొంగులేటి సోదరుని తనయుడి వివాహానికి రేవంత్ రెడ్డి దంపతులకు ఆహ్వానం - కుటుంబ సమేతంగా ఇంటికి వెళ్లి శుభలేఖ అందజేత**



**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్ :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు, ఖమ్మంజిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద రెడ్డి తనయుడు లోహిత్ రెడ్డి వివాహానికి, రిసెప్షన్ కు తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి దంపతులను ఆహ్వానించారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు, పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు కుటుంబ సమేతంగా మంగళవారం సీఎం నివాసానికి వెళ్లి శుభలేఖను అందజేశారు. తప్పకుండా వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులకు ఆశీర్వాదాన్ని అందజేయాలని సీఎం దంపతులను వారు కోరారు.

## నేతాజీ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తాం..



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** నేటి తరానికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయమని బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, పశ్చిమ కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్ అన్నారు. మంగళవారంబీఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా కార్యాలయం లో నేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకొని, పార్టీ శ్రేణులు, నాయకులతో కలిసి నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారు మాట్లాడుతూ.. నేతాజీ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామని, గొప్ప స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. నేతాజీ జీవిత చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, స్వతంత్ర పోరాటంలో నేతాజీ అనుసరించిన పంథ ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సూరసి కృష్ణ, మహేష్, పోలపల్లి రామ్ మూర్తి, రమేష్, మాడిశెట్టి వరుణ్, నెల్లుట్ల సారంగం పాల్గొన్నారు.

## బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన గంట రవి



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా గంట రవి నియమితులై మంగళవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, బిజెపి నాయకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై అధికారులు స్పందించాలి

పిసిడబ్ల్యూ ప్రతినిధి/కొడిపల్లి: మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కళాశాలలో విద్యార్థులు పడుతున్న సమస్యలను తెలుసు కోవడానికి గిరిజన జన సమితి అధ్యక్షులు వినోద్ నాయక్ పర్యటన చేసి హాస్టల్లో సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అందులో భాగంగా ఫుడ్డు సమస్య, బాత్రూం సమస్య, చాలా ఉన్నాయని వినోద్ నాయక్ అన్నారు దీనిపై వెంటనే అధికా రులు స్పందించాలని కోరారు అదేవిదంగా వంట గదిలో ఇష్టం వచ్చింది ఎక్కడ పడితే అక్కడ ఉన్నా వివిధ రకాలైన వంట సామాగ్రి వదిలేయడం.వెంటనే జిల్లా అధికారులు స్పందించాలని వినోద్ నాయక్ అన్నారు. శ్రీను నాయక్ పాల్గొన్నారు.



# సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ సన్నాహాలు

**- రేపటి నుంచి రాష్ట్ర స్థాయి కార్యకర్తల సదస్సులు**
**- ముందుగా తెలంగాణాలో సదస్సు**
**- పార్టీ చీఫ్ ఖర్గే సారథ్యంలో సమావేశాలు**



**పిసిడబ్ల్యూ న్యూస్/న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందస్తుగా సన్నద్ధం అవుతోంది. ఈ నేపథ్యంలో గురువారం నుంచి రాష్ట్ర స్థాయి కార్యకర్తల సదస్సులను పార్టీ నిర్వహించనున్నది. సంస్థాగత శ్రేణులను ఉత్సాహపరిచేందుకు కార్యనిర్వాహక వర్గ సభ్యుల సమావేశాలకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షత వహించనున్నారు. పార్టీ తొలి రాష్ట్ర స్థాయి కార్యకర్తల సదస్సు గురువారం తెలంగాణలో జరుగుతుంది. తెలంగాణలో కె చంద్రశేఖర్ రావు సారథ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించి కాంగ్రెస్ ఇటీవల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం విదితమే.పార్టీ అటుపిమ్మట ఈ నెల 28న ఉత్తరాఖండ్‌లో, 29న ఒడిశాలో, ఫిబ్రవరి 3న ఢిల్లీలో, 4న కేరళలో, 10న హిమాచల్ ప్రదేశ్‌లో, 11న పంజాబ్‌లో, 13న తమిళనాడులో, 15న ఝూర?ండ్‌లో రాష్ట్ర స్థాయి కార్యకర్తల సదస్సులు నిర్వహిస్తుందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి (సంస్థ) కెసి వేణుగోపాల్ తెలియజేశారు. ఆ సదస్సులో బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఆఫీస్ బేరర్లతో సమావేశాలకు ఖర్గే అధ్యక్షత వహిస్తారని, 'అంకితభావం గల మా శ్రేణులను మరింత శక్తిమంతం చేస్తారు' అని వేణుగోపాల్ అంతకుముందు ఒక పోస్ట్‌లో తెలిపారు.'బూత్ స్థాయి వరకు ఉద్ధృతంగా ప్రచారం నిర్వహించేందుకు కాంగ్రెస్ సన్నద్ధం అయింది' అని ఆయన తెలిపారు. మరొక వైపు పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ సారథ్యంలో కాంగ్రెస్ భారత్ జోడో న్యాయ్ యాత్ర కూడా అదే సమయంలో సార్వత్రిక ఎన్నికలు సన్నాహకాలు సాగిస్తోంది. ఖర్గే ఈ నెల ఆరంభంలో పార్టీ కీలక సమావేశంలో ప్రసంగించినప్పుడు, రేయింబవళ్లు పాటపడడం ద్వారా 2024 లోక్‌సభ ఎన్నికల తరువాత ప్రజలకు ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని తాము ఏర్పాటు చేయగలమని చెప్పారు.

# అయోధ్యలో తొక్కిసలాట, కిటకిటలాడుతున్న పుణ్యక్షేత్రం



**పిసిడబ్ల్యూ న్యూస్/అయోధ్య:** అయోధ్య నగరం రామ భక్తులతో కిటకిటలాడుతోంది. కొత్తగా నిర్మించిన రామ మందిరాన్ని మంగళవారంనుంచి భక్తులకోసం తెరుస్తున్నట్లు ముందుగానే ప్రకటించిన నేపథ్యంలో, బాలరాముణ్ని దర్శించుకోవాలని దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి భక్తులు తరలివచ్చారు. ఒక దశలో ఆలయ ప్రాంగణంలో తొక్కిసలాట జరిగింది.సోమవారం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ముగిసిన అనంతరం భక్తులు ఆలయం వద్దే పడిగాపులు పడటం కనిపించింది. మరునాడు ఉదయం బాలరాముడి దర్శనం కోసం వారు రాత్రంతా ఆలయం వద్దే వేచి ఉన్నారు. అయోధ్య రామ మందిరానికి దారితీసే వీధులన్నీ భక్తులతో నిండిపోయాయి. భక్తుల జై శ్రీరామ్ నినాదాలతో అయోధ్య దద్దరిల్లుతోంది. కొందరు భక్తులు తెల్లవారుజామున మూడు గంటలనుంచి ఆలయ ప్రాంగణానికి చేరుకోవడం కనిపించింది. మరికొందరు భక్తులు సరయు నదిలో పుణ్యస్నానం ఆచరించి, రాములవారిని దర్శించుకుంటున్నారు. ఉదయం 7నుంచి 11.30 గంటలవరకు, మధ్యాహ్నం 2.00 నుంచి రాత్రి 7.00 గంటల వరకూ భక్తుల్ని ఆలయంలోకి అనుమతిస్తున్నారు.

# ఆత్మకూరులో అంగన్వాడి ఆయాలకు అవగాహన సదస్సు

**- సిడిపిఓ భాగ్యలక్ష్మి**



**పిసిడబ్ల్యూ న్యూస్/ఆత్మకూరు:** ఆరో సెంటర్ నందు అంగన్వాడి ఆయాలకు మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు. సమావేశంలో సీడీపీఓ భాగ్యలక్ష్మి మాట్లాడుతు ఆయా విధులు బాధ్యతల పట్ల అవగాహన కల్పించారు. సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతు అనుబంధ ఆహారం అందించుట వారి పెరుగుదల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. సెంటర్ నిర్వహణ పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రతలపై వారికి విషయ పరిజ్ఞానం అందించి వయసు పైబడిన ఆయాలను వారు అందించిన సేవలు పట్ల వారు చూపించిన నిబద్ధత పట్ల వారిని అభినందించడం జరిగినది.పిల్లలకు గర్భిణీ బాలింతలకు అందించే అనుబంధ పోషక ఆహారం పట్ల ప్రేమ బాధ్యతతో అందించాలన్నారు. వారి మానసిక శరీరక అభివృద్ధికి తోడ్పడాలన్నారు. వివిధ గ్రామాల ఆయాలు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**పిసిడబ్ల్యూ న్యూస్/ఆత్మకూర్:** మండల కేంద్రంలో పౌజ్"( ఇండియన్ మిలిటరీ) వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి మంగళవారం పూలమాలవేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. నేతాజీ గురించి స్మరించుకుంటూ అతని యొక్క కీర్తి ప్రతిష్టలను నెమరు వేయడం జరిగింది. ఈ వేదికను ఆసరా చేసుకొని అంబేద్కర్ వాది, బహుజన ఉద్యమకారులు పెరుమాండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ " 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు నమోదు చేసుకు ంటే జీవితాంతం ఉంటుంది. డిగ్రీలు, పీజీలు చదివిన విద్యావేత్తలు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్ జరిగే ప్రతిసారి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఎలక్షన్ కార్యనిర్వాక వ్యవస్థ నిర్ణయిస్తున్నారు. దేనికి సంకేతం. నకిలీ పట్టభద్రులు ఉన్నారా? ఒకవేళ నకిలీ పట్టభద్రులు ఉంటే ఎన్నికల కార్యనిర్వాహకులు సర్వే చేసి లిస్టు విడుదల చేయవచ్చు కదా! ఎలక్షన్ అధికారులకు ఇది ఎందుకు చేయలేకపోతున్నారు? లోపం ఎక్కడ ఉన్నది? ఇది ప్రభుత్వ వైఫల్యమా? పట్టభద్రులను అవమాన పరుస్తున్నారు. ఇది పట్టభద్రులకు ఆత్మగౌరవ సమస్య అని అన్నారు. పట్టభద్రులను చులకన చేస్తున్నారు. అని ఎలక్షన్ కార్యనిర్వాకులను ఈ వేదికగా ప్రశ్నించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్ర మంలో బహుజన వాది మిరియాల కుమారస్వామి తిరుమలగిరి, కొమ్ము ఆనందం , అంబేద్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి సునీల్ కుమార్, శనిగరపు చరణ్, తంగేళ్లపల్లి మహేందర్, వీర్ల పైడి. రాజు ,రాజేందర్ విద్యార్థిని విద్యార్థులు పిల్లలు మహిళలు మొదలగు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం మహా జాతర పనులు త్వరగా పూర్తి చేయాలి

**- గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ డా.ఎ.శరత్**

**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** మేడారం మహా జాతరలో భక్తుల సౌకర్యార్థం చేపట్టిన పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ డా.ఎ.శరత్ అన్నారు.మంగళవారం డైరెక్టర్ ఇ. వెంకట్ నర్సింహారెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి, మేడారంలో చేపడుతున్న పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.వన దేవతలను దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులు ఇప్పటి నుంచే వస్తున్నందున, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్యం తాగునీటి పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గిరిజన సంస్కృతి, సంప్ర దాయాలు ప్రపంచానికి తెలియజేసేటట్లు ఏర్పాట్లు చేయాలన్నారు.పార్కింగ్ స్థలాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సైన్ బోర్డులు, ఫ్లడ్ లైట్లు, తాగునీరు, టాయిలెట్ తదితర అన్ని చర్యలు చేపట్టాలన్నారు.పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం కొనసాగాల న్నారు. భక్తులకు చేపడుతున్న సౌకర్యాల కల్పనలో రాజీపడవద్దని, ప్రతి అంశంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, జాతరను విజయవంతం చేయాలన్నారు.

# టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్ మాజీ డిజిపి మహేందర్ రెడ్డి?



**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్ రేసులో మాజీ డిజిపి మహేందర్ రెడ్డి ఉన్నట్టు సమాచారం. గవర్నర్ తమిళిసైకు సిఫార్సు చేసే యోచనలో తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. యుపిఎస్ తరహాలో టిఎస్‌పిఎస్‌సి చట్టాన్ని మారే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. కొత్త చట్టంలో వయసు, ఇతర అంశాలపై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే యుపిఎస్‌తో సంప్రదింపులు జరుపుతున్నారు. టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్, సభ్యుల ఎంపిక తరువాత మార్పులు చోటుచేసుకున్నాయి. టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్ రేసులో 30 మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారు. త్రిమెన్ కమిటీ ప్రతిపాదనలో మాజీ డిజిపి మహేందర్ రెడ్డి పేరు ఖరారు చేశారు.

# 31న జరిగే కార్మిక బహిరంగ సభను జయప్రదం చేయాలి

**- జనవరి 31 నుండి ఫిబ్రవరి 3 వరకు సీఐటీయూ జాతీయా వర్కింగ్ కమిటీ సమావేశాలు - జనవరి 31న వేయి స్తంభాల గుడి నుండి పబ్లిక్ గార్డెన్ వరకు మహా ప్రదర్శన**

**- సీఐటీయూ జాతీయ కార్యదర్శి పాలడుగు భాస్కర్**

**పీసీడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** సిఐటియు జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు జనవరి 31 నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు హనుమకొండలోని బాలవికాసలో నిర్వహిస్తున్నట్లు సిఐటియు జాతీయ కార్యదర్శి పాలడుగు భాస్కర్ తెలిపారు మంగళవారం హనుమకొండ రాంనగర్ లోని సుందరయ్య భవన్ లో విలేకరుల సమావేశం జరిగింది. పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. మొదటిసారి జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు పోరాటాల గడ్డ హనుమకొండలో జరుగుతున్నాయని వీటిని జయప్రదం చేయాలని జిల్లా ప్రజానీకానికి ఆయన పిలుపునిచ్చారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో బిజెపి అవలంబించిన విధానాలపై వర్కింగ్ కమిటీ సమావేశాలలో చర్చ జరుగుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరిగిపోతుందని, చేద్దామంటే పని దొరకడం లేదని అన్నారు




కేంద్ర ప్రభుత్వ విధానాల మూలంగా ప్రభుత్వ రంగం మొత్తం ధ్వంసం అయిందన్నారు గడిచిన 10 సంవత్సరాల కాలంలో విద్వేష మత రాజకీయాలతో దేశ ప్రజల జీవితాలు సంక్షోభంలో కూరుకుపోయాయని అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాల్సిన బిజెపి సంఘ్ పరివార్ సహకారంతో విద్వేషాలను ప్రేరేపించిందన్నారు దీంతో దేశ ప్రగతి అన్ని రంగాలలో తిరోగమిస్తుంది అని తెలిపారు విదేశీ స్వదేశీ బహుళ జాతి సంస్థల ప్రయోజనాల కోసం కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తూ ఎనిమిది గంటల పని విధానానికి మంగళం పాడి 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చిందని కనీస వేతనాల కోసం దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాటాలు చేస్తుంటే ప్రధానమంత్రి పెట్టుబడిదారులకు అనుగుణంగా ఒకరోజు ఫ్లోర్ లెవెల్ వేతనం రూ.178 రూపాయలను నిర్ణయించడం ప్రభుత్వం యొక్క వైఖరికి నిదర్శనంగా కనబడుతుందని తీవ్రంగా విమర్శించారు. రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో కార్మిక వర్గం దేశ ప్రజానీకం అనుసరించాల్సిన ఎత్తుగడలను ఈ వర్కింగ్ కమిటీ సమావేశాలలో చర్చిస్తామని అన్నారు జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాల సందర్భంగా జనవరి 31న వేలాది మందితో కార్మిక మహా ప్రదర్శన నిర్వహిస్తామని అనంతరం పబ్లిక్ గార్డెన్ లో బహిరంగ సభ ఉంటుందని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బివి రాఘవులు సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ హాజరవుతున్నారని కార్మికులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ విలేకరుల సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు జే వెంకటేష్ రాగుల రమేష్ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు టీ ఉప్పలయ్య కాసు మాధవి గాదె ప్రభాకర్ రెడ్డి, మెట్టు రవి, జిల్లా ఆఫీస్ బెరర్స్ బొట్ల చక్రపాణి, వేల్పుల సారంగపాణి పుల్ల అశోక్ యన్ రజిత పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు



**పిసిడబ్ల్యూ ప్రతినిధి/నర్సాపూర్:** మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో పి అండ్ రెడ్డి హైస్కూల్లో ఈరోజు సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు ప్రధాన ఉపాధ్యాయులు నరసింహారెడ్డి సోషల్ వర్కర్ వినోద్ కుమార్ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ సర్వసభ్య సమావేశం




**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/గంగాధర:** చొప్పదండి పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం,ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఈఓ, జెడ్పిటిసి, ఎంపీటీసీలు,సర్పంచులు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుని కారు దగ్ధం



**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/గంగాధర:** చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం బలవంతాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నక్క అనిల్ కారును గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి పూట దగ్ధం చేయడం జరిగింది విషయం తెలుసుకొని కారును పరిశీలించి ఆయనను పరామర్శించిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలు

**- స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్**

**- తెల్ల దొరల పాలన అంతం చేసిన వీర యోధుడు చంద్రబోస్**

**- దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరుడు బోస్**









**పిసిడబ్ల్యూ న్యూస్/సంగెం:** సంగెం మండలం మొండ్రాయి గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు,యూత్ నాయకులు,గ్రామ యువత సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతదేశం స్వతంత్ర దిశగా పనిచేయడంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారు. సర్పంచ్ గూడ కుమార్ స్వామి మాట్లాడుతూ... నేతాజీ 127వ జయంతి. ప్రతి సంవత్సరం జనవరి 23న నేతాజీ జయంతిని దేశ వ్యాప్తంగా 'పరాక్రమ్ దివస్'గా ఘనంగా జరుపుకుంటాం. తన మాటలతో ప్రతి వ్యక్తిలోనూ స్వాతంత్ర్యం కోసం పోరాడాలనే కాంక్ష రగిలించిన వీరుడు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడాలి అడుక్కోవడం కాదు అనే ఆలోచన సుభాష్ చంద్ర బోస్ లో మాత్రమే కాదు.. ప్రతి ఒక్కరిలోనూ కలిగిన వ్యక్తి. ఆయనలో ఆవేశం ఎక్కువ. ప్రతి మాటా ఓ తూటాలా ఉండి.. నాటి యువతకు స్వాతంత్ర్యం కోసం పోరాడేలా చేసింది అని మాట్లాడారు.అనంతరం పెండ్లి పురుషోత్తం మాట్లాడుతూ....నేతాజీ సుభాష్ చంద్రబోస్ జనవరి 23, 1897న ఒడిశాలోని కటక్‌లో జన్మించారు. అతని తల్లిదండ్రులు జానకీనాథ్ బోస్, ప్రభావతి దేవి. చిన్నప్పటి నుంచి అసాధారణ తెలివితేటలు ప్రదర్శించి చదువులో రాణిస్తూ... నేతాజీ ఇంగ్లాండ్‌లోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడయ్యాడు.అయితే, 1921లో, భారతదేశంలో బ్రిటిష్ వారు చేసిన అన్యాయాల గురించి తెలుసుకున్న తరువాత, అతను మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడటానికి కట్టుబడి.. ఇంగ్లండ్‌లో అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌లో తన ప్రతిష్టాత్మక ఉద్యోగాన్ని విడిచిపెట్టాడు. అప్పుడే తన స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రారంభించడానికి భారతదేశానికి తిరిగి వచ్చాడు. "నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అనే అతని ప్రసిద్ధ నినాదం దేశ భక్తిని ప్రేరేపించిందని అతను తెలిపారు. దామెరుపుల చంద్రమౌళి మాట్లాడుతూ...నేతాజీ తో పాటు, బోస్‌ని దేశ్ నాయక్ అని కూడా పిలుస్తారు, ఈ బిరుదును రవీంద్రనాథ్ ఠాగూర్ అతనికి పెట్టారు. ఠాగూర్ నాయకత్వానికి, భారత స్వాతంత్ర్య ఉద్యమానికి చేసిన కృషికి గుర్తింపుగా ఈ బిరుదును ఆయనకు ప్రసాదించారని చెబుతారు.సుభాష్ చంద్రబోస్ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఏమిటంటే 1942లో, సుభాష్ చంద్రబోస్ భారతదేశాన్ని విముక్తి చేయాలనే ప్రతిపాదనతో హిట్లర్‌ను సంప్రదించాడు, అయితే హిట్లర్ ఆసక్తి చూపలేదు. బోస్‌కు స్పష్టమైన వాగ్దానాలు చేయలేదు. అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌లో విజయవంతమైన కెరీర్ ఉన్నప్పటికీ, స్వాతంత్ర్య పోరాటానికి తనను తాను అంకితం చేసుకోవడానికి బోస్ తన ఉద్యోగాన్ని విడిచిపెట్టాడు అని మాట్లాడారు.కొనుకటి మొగిలి మాట్లాడుతూ....సుభాష్ చంద్రబోస్ జలియన్ వాలాబాగ్ ఊచకోత బోస్ జీవితంలో ఒక మలుపు. అది స్వాతంత్ర్య పోరాటంలో చేరడానికి అతన్ని ప్రేరేపించింది.1943లో, బోస్ బెర్లిన్‌లో ఆజాద్ హింద్ రేడియో, ఫ్రీ ఇండియా సెంట్రల్‌ను స్థాపించారు.నేతాజీ సుభాష్ చంద్ర ఫోటోతో కూడిన లక్ష రూపాయల నోటుతో సహా ఆజాద్ హింద్ బ్యాంక్ నోట్లను విడుదల చేసింది.1921, 1941 మధ్య, బోస్ వివిధ భారతీయ జైళ్లలో 11 సార్లు ఖైదు చేయబడ్డాడు. ఆయన రెండుసార్లు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు.బోస్ మరణం చుట్టూ ఉన్న పరిస్థితులు నేటికీ మిస్టరీగా ఉన్నాయి. 1945లో జపాన్‌కు ప్రయాణిస్తున్నప్పుడు, ఆయన విమానం తైవాన్‌లో కూలిపోయినట్లు నివేదికలు అందాయి, కానీ దానిని రూఢీ చేసే సాక్ష్యాలు లభించలేదు అని అతను తెలిపారు. అనంతరం గ్రామాల్లో ప్రతిమ రిలీఫ్ హాస్పటల్ వారిచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో భాగంగా అన్ని పార్టీల నాయకులు ఉమ్మడిగా వైద్య పరీక్షలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడ కుమారస్వామి,ఎంపీటీసీ కోనుకటి రాణి మొగిలి,ఉప సర్పంచ్ పెండ్లి శారద కుమారస్వామి,మాజీ ఎంపీటీసీ కడుదూరి సంపత్, మడత కేశవులు,దామెరుప్పుల చంద్రమౌళి,కక్కేర్ల వీరస్వామి, శేషాద్రి,వార్డ్ సభ్యులు స్వామి, ప్రశాంత్ గౌడ్,నాయకులు అనుముల కుమారస్వామి,పెండ్లి రమేష్,కంటే కుమారస్వామి,గూడ రాజేందర్,బాలకృష్ణ,పొన్నాల హరీష్,పరికీ యాకయ్య,వేల్పుల భద్రయ్య, వేల్పుల కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజల భాగస్వామ్యం అవసరం

**- ఎస్సై కొంక అశోక్**




**పిసిడబ్ల్యూ న్యూస్/దామెర ప్రతినిధి:** పోలీస్ స్టేషన్ పరిధిలోని పసరగొండ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం గ్రామ ఉప సర్పంచ్ శనిగరం మధు రూ.10,000, కొట్టే రమేష్ రూ.10,000 లను ఎస్సై కొంక అశోక్ కు పోలీస్ స్టేషన్ లో అందించారు. ఈ సందర్భంగా ఎస్సై వారిని అభినందించారు. ఎస్సై మాట్లాడుతూ సీసీ కెమెరా ల తో నేరాలను అదుపులోనికి తీసుకురావచ్చని అన్నారు. మరిన్ని కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని కోరారు.

# గుంటూరు కారం సినిమాలో విలన్లకు పెట్టిన మహనీయులు మార్క్స్,లెనిన్‌ల పేర్లను తొలగించాలి

**- డైరెక్టర్ త్రివిక్రమ్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి: పిడిఎస్‌యు**




**పిసిడబ్ల్యూ ప్రతినిధి/గార్ల:** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం ప్రగతిశీలా ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గార్ల మండల కేంద్రంలో మద్దివంచ గ్రామంలో గుంటూరుకారం సినిమాలో విలన్‌లకు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడాన్ని నిరసిస్తూ... డైరెక్టర్ త్రివిక్రమ్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. పిడిఎస్‌యూ గార్ల మండల ప్రధాన కార్యదర్శి ఏం మహేష్ కుమార్ మాట్లాడుతూ..... సినిమా కలెక్షన్స్ కోసం మహనీయుల పేర్లను వాడుకోవడం బుద్ధిమాలిన చర్య...కార్ల మార్క్స్, ప్రపంచానికి కమ్యూనిజాన్ని పరిచయం చేసిన వ్యక్తిని శ్రామిక వర్గ సిద్ధాంతం దాస్ క్యాపిటల్ రచించిన ప్రపంచవ్యాప్తంగా శ్రామిక వర్గాన్ని విముక్తి చేయడానికి తమ జీవితాన్ని దార పోశాడని,కామ్రేడ్ లెనిన్ మార్క్సిజంతో రష్యా దేశంలో విప్లవాన్ని విజయవంతం చేశాడు.దోపిడీ,పీడన,అణచివేత లేని సోషలిస్టు సమాజాన్ని ఏర్పరిచాడు.డైరెక్టర్ త్రివిక్రమ్,హీరో మహేష్ బాబు జరిగిన ఈ ఘోరమైన తప్పిదానికి బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పి వెంటనే ఈ పేర్లను తొలగించాలని డిమాండ్ చేశారు.. గుంటూరు కారం సినిమాలో విలన్లకు పెట్టిన మార్క్స్, లెనిన్ పేర్లు తొలగించాలని, త్రివిక్రమ్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నా.. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ గ్రామ నాయకులు పవన్, సతీష్,రామకృష్ణ, పృథ్వీరాజ్, వినయ్, గుంశ,బోలేశ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన పంట కాలువ కబ్జాలపై స్పదించిన రెవిన్యూ, పోలీసు అధికారులు

**- ఐబి ఏఇని వివరణ కోరిన అధికారులు - చర్యలకు సన్నాహాలు**




**పిసిడబ్ల్యూ ప్రతినిధి/బయ్యారం:** మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజక వర్గం బయ్యారం మండల కేంద్రంలో ప్రధాన కాలువలు, కాలువ కట్టల కబ్జాలపై ఈ నెల 21న ,వచ్చిన కథనానికి మంగళవారం మండల రెవిన్యూ అధికారి తహశీల్దార్ ఇమ్మానియల్,సిఐ కోట బాబురావు సంఘటన ప్రాంతాన్ని సందర్శించారు . ఈసందర్భంగా మండల ఇరిగేషన్ ఏఇ శ్రీకాంత్ కు సిఐ చరవాణిలో కాలువ కబ్జా జరిగిందా? లేదా? అనే దానిపై క్లారిటీ ఇవ్వాలని,కబ్జా జరిగి ఉంటే సంబదీకులపై పిర్యాదు రెండు రోజులలో ఇవ్వాలని కోరారు.దీని పై జిల్లా సంబదిత అధికారులు మండల అధికారులకు నోటీసులు పంపినట్లు తెలిపారు.దీనితో కబ్జా రాయుళ్లలో గుండెల్లో గుబులు మొదలైనట్టు సమాచారం.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది శ్రీనివాస్ , రెవిన్యూ సిబ్బంది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ అఫ్జల్‌కు ఘన నివాళి

**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట 63వ డివిజన్ కు చెందిన సయ్యద్ యాకూబ్ పాషా సోదరుడు సయ్యద్ అఫ్జల్ గుండెపోటుతో మృతి చెందగా, మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి విషయం తెలుసుకుని, అఫ్జల్ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఆయన వెంట కుసుర్ పాషా,మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్,గంగుల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు కోటేశ్వర్,బోయిని కుమార్ యాదవ్,కాంటెస్ట్ కార్పొరేటర్ లు వస్కుల శంకర్ సందేల విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మడి బాబు,గుర్రం అమర్నాథ్,క్యాప్ రాజు, నర్సింగ్,కాసర్ల నాగేష్, సత్యవరం మధుకర్,చిన్న, చింటు తదితరులున్నారు.





## తోటి ఫోటో గ్రాఫర్‌కు చేయూత



**పిసిడబ్ల్యు ప్రతినిధి/బయ్యారం:** మహబూబాబాద్ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మానవత దృక్పథం తో బయ్యారం మండలం కోటగడ్డ గ్రామానికి చెందిన రాజు అనే ఫోటో గ్రాఫర్ గత నెలలో ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ జరిగి కాలు విరిగింది,అతనికి రాష్ట్ర ఫోటో గ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ కమిటీ సహాయార్థంగా 10000/- రూపాయల చెక్కును బయ్యారం మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నీల రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మోజు వెంకన్న చారి, జిల్లా కోశాధికారి గంగుల యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి కేస సందీప్, మండల అధ్యక్షులు బండికట్ల శ్రీనివాస చారి, ఇమ్మడి వెంకన్న, తదితర ఫోటోగ్రాఫర్లు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో చెక్కును అందజేయడం జరిగింది.

## 25న హైదరబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే టిపిసిసి రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయండి

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో 25న హైదరాబాద్ ఎల్బి స్టేడియం లో మధ్యాహ్నం 2 గంటలకు జరిగే టిపిసిసి రాష్ట్ర స్థాయి సదస్సు ఏర్పాటు ఏర్పాటు చేయడమైనదని, టిపిసిసి అధ్యక్షులు, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే సదస్సుకు ముఖ్య అతిథిగా ఏఐసిసి అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గే, టి పిసిసి నాయకులు పాల్గొననున్న ఈ సదస్సును ప్రతి నియో జకవర్గం నుండి కార్పోరేటర్లు, మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు మరియు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న టిపిసిసి నాయకులు ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## 25న లెనినిజం- సమకాలీన ప్రపంచం సెమినార్

**- ప్రధాన వక్తగా యుగల్ రాయల్**



**పిసిడబ్ల్యు న్యూస్ ప్రతినిధి/ఖమ్మం:** లెనిన్ శత వర్ధంతిని పురస్కరించుకుని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో 25న సెమినార్ ఏర్పాటు చేసినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ నేడొక ప్రకటనలో తెలిపారు. మానవ జాతి విముక్తి సిద్ధాంతం మార్క్సిజాన్ని ఆచరణలో చూపిన మహానీయుడు శత వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈనెల 25న ఉదయం 10 గంటలకు గిరిప్రసాద్ భవన్లో ఈ సెమినార్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సెమినార్కు నాగపూర్ దరమే పేత్ సైన్స్ కళాశాల రిటైర్డ్ హెచ్వోడి డా?యుగల్ రాయలు ప్రధాన వక్తగా హాజరుకానున్నట్లు ప్రసాద్ తెలిపారు. ఈ సెమినార్‌లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమ ంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పాల్గొంటారని తెలిపారు. వామపక్ష భావాజాలం కలిగి ఆ భావజాల విస్తృతిలో ఉన్న వివిధ ప్రజా సంఘాలు, పార్టీల సభ్యులు సెమినార్‌లో పాల్గొనాలని పోటు ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## విశ్వశాంతి విద్యాలయంలో అలరించిన సంస్కృత కార్యక్రమాలు

**పిసిడబ్ల్యూ ప్రతినిధి/గార్ల:** విద్యార్థులకు విద్యతో పాటు సృజనాత్మకతతో కూడిన సంస్కృతి సాంప్రదాయాలను అలవరచడం కోసమే పాఠశాలలో వివిధరకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ అన్నారు. స్థానిక విశ్వశాంతి విద్యాలయం లో మంగళవారం విద్యార్థులలో సాంస్కృతిక నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు నిర్వహించిన వివిధ రకాలైన సంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా విద్యార్థులు కూచిపూడి, భరతనాట్యం,కథాకళి తదితర సాంప్రదాయ నృత్యాలతో పాటు, ప్రస్తుతం నడుస్తున్న ట్రెండ్ కు తగ్గట్లుగా డి జె పాటలు,ఫోక్ సాంగ్స్ పాట లకు బాలురు,బాలికలు చేసిన డ్యాన్స్ లు అలంరించాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ సంస్కృతిక కార్యక్రమాలలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన ఉత్తమ ఉపాధ్యాయుడు

**- ముత్తిరెడ్డి శ్రీనివాసరెడ్డి**

**- సంతాప సభలో - టిపిటిఎఫ్ నాయకులు**

**పిసిడబ్ల్యూ ప్రతినిధి/బయ్యారం:** ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి దివంగత ఉపాధ్యాయుడు ముత్తిరెడ్డి శ్రీనివాసరెడ్డి అని టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి అన్నారు . మంగళవారం బయ్యారం మండలకేంద్రంలో మృతుడు ముత్తిరెడ్డి శ్రీనివాసరెడ్డి సంతాప సభలో టి.పి.టి.ఎఫ్ మండల అద్యక్షుడు ఎస్.కే మీరా అద్యక్షతన జరిగిన సభలో ఆ సంఘం ముఖ్య నాయకులు పాల్గొని మాట్లాడుతూ తన వృత్తి ధర్మం పాటిస్తూ సామాజిక , రాజకీయ అంశాలలో తోటి ఉపాధ్యాయులకు , తమ చుట్టు పక్కల వారికి ఎంతో తోడ్పాటు అందిస్తూ అందరిలో నీనొకడిని అనే విదంగా సౌమ్యంగా వ్యవహరించి గొప్ప పేరును సంపాదించుకొన్న మహనుబావుడని అన్నారు. మన మద్య నుండి మత్యువు కబలించిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు .




ఎక్కడా ఉపాధ్యాయులకు సమస్యలు వచ్చినా , సంతోషం వచ్చినా అక్కడ అతను ముందు వరుసలో ఉండేవారని వారి సేవలు కొనియాడారు . మద్య తరగతిలో పుట్టి తక్కువ సమయంలో ఎంతో ఉన్నత శిఖరాల అనుభవించిన గొప్ప కవి కళాతపస్విగా కొనియాడారు. ఎక్కడా ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించినా బోధనా అంశాలపై వారి సందేహాలకు నివృత్తి చూపేవారని అన్నారు. ఈకార్యక్రమంలో గాయకుడు కళాకా రుడు కొమిరె వెంకన్న ముత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సేవలను పాట రూపంలో వినిపించి అక్కడికి వచ్చిన వారికి కంట తడి పెట్టించారు. కుటుంబ సబ్యులకు ప్రగాడ సానుబూతిని సంతాపాన్ని తెలియ చేస్తూ,వారికి యూనియన్ నుండి ఎటువంటి ఇబ్బందులు ఉన్న కుటుంబ సభ్యులుగా వారికి సహాయం అందిస్తామని భరోసా కల్పించారు. టిపిటిఎఫ్,రాష్ట వ్యవస్తాపక కార్యదర్శి మనోమర్ రాజు , కార్యదర్శి విష్టువర్దన్ రెడ్డి ,రాష్ట కౌన్సిలర్ గోవర్ధన్ , జిల్లా కార్యదర్శి కొమిరె ఉప్పలయ్య , అద్యక్షుడు శ్రీశైలం, ఉపాద్యక్షుడు గండు లక్ష్మినారాయణ, ఇతర నాయకులు మైసా శ్రీనివాస్, యాదగిరి, వెంకటేశ్వర్లు,కవిత, సిపిఐఎమ్ ఎల్ ప్రజా పంథా నాయకులు జగ్గన్న,నందగిరి వెంకటేశ్వర్లు ఇతర ఉపాధ్యాయులు రమేష్ , కుటుంభ సభ్యులు స్రవంతి, విజయ్, దామోదర్ రెడ్డి, విష్ణ వర్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

## గోతిలో రెండు లక్షలు దాచిన వృద్ధురాలు

**- దాసిన సొమ్ము కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు..**



**పిసిడబ్ల్యూ ప్రతినిధి/బయ్యారం:** పైసా పైసా కూడేసిన డబ్బులు భద్రంగా దాచుకునేందుకు ఓ వృద్ధురాలు గొయ్యి తీసి పాతి పెట్టింది. అవి కనిపించక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది.పోలీసులు వచ్చి వెతికి వృద్ధురాలికి డబ్బులను అప్పగించారు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం జగ్గు తండాలో సోమవారం సాయంత్రం చోటుచేసుకున్నది.జగ్గు తండాకు చెందిన తమ్మిశెట్టి రంగమ్మ చిన్న కిరాణం కొట్టు నడుపుతూ జీవిస్తున్నది. ఈ క్రమంలో తన వద్దనున్న రూ.2 లక్షలు ఇంట్లో పెడితే దొంగలు ఎత్తుకెళ్తారనే భయంతో ప్లాస్టిక్ డబ్బాలో ఉంచి ఇంటి ఆవరణలో గొయ్యి తీసి పాతి పెట్టి ఊరికెళ్లింది.అనంతరం వచ్చిన వృద్ధురాలు డబ్బులు కనిపించకపోవడంతో రెండు రోజుల క్రితం నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది.ఈ క్రమంలో సోమవారం వృద్ధురాలి ఇంటికొచ్చిన ఎస్సై ఉపేందర్.. తన సిబ్బందితో కలిసి ఇంటి ఆవరణలో వెతకగా భూమిలో పాతిపెట్టిన రూ.2 లక్షలు దొరికాయి.ఆ నగదును స్థానిక ఎంపీటీసీ కుమారి, సర్పంచ్ రమేశ్ సమక్షంలో వృద్ధ రాలికి అందజేశారు. డబ్బులు బ్యాంకులో దాచుకోవాలని ఎస్సై వృద్ధురాలికి సూచించారు.

## అన్నదాతల అవసరాలు తీరుస్తాం..

**- మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్లో మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే**



**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/మహబూబాబాద్:** వ్యవసాయ మార్కెట్‌లో మిర్చికొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, వారికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. మహబూబాబాద్ మార్కెట్ అభివృద్ధిపై ప్రత్యేకదృష్టి సారిస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ సరిపోవడం లేదని.., 20ఎకరాల స్థలాన్ని కేటాయించి విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ..విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకవెల్లానని, ప్రభుత్వంతో చర్చించి మార్కెట్ అభివృద్ధికి, విస్తరణకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లాకేంద్రంలో ఉన్న మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, ఐదురూపాయల భోజనపధకాన్ని వ్యవసాయమార్కెట్ లో అందుబాటులోకి తెస్తామన్నారు. మిర్చికొనుగోలు అంశంలో వ్యాపారులు, రైతులకు సహకరించాలని, రైతుల కష్టాన్ని గుర్తించి మంచి గిట్టుబాటుధర వచ్చేవిధంగా కేవలం వ్యాపారదృక్పదంతోనే కాకుండా విశాలహృదయంతో రైతన్నలకు సహకరించాలని వ్యాపారులను కోరారు. ఈ సందర్భంగా వ్యాపారులు, రైతులు, ఆయనను సత్కరించారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు




**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/న్యాయవిభాగం:** హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంఛార్జి కార్యదర్శి జె.ఉపేందర్ రావు అధ్యక్షతన న్యాయ సేవా సదన్, హనుమకొండ నందు న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాలన్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై.శ్యామ్ సుందర్, ఈ.ఆనంద్ మోహన్, ఛీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ డి.శ్రీకాంత్, డి.డబ్ల్యూ.ఓ. కె.మధురిమ, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సులో హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ “ ఆడపిల్లలకు తమ హక్కుల గురించి తెలపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని తెలిపారు. బాలికల హక్కుల ఉల్లంఘనకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా రేపు జాతీయ బాలికల దినోత్సవమును జరుపుకొంటాము అని తెలిపారు. బాలికలకు తమ హక్కుల పట్ల అవగాహన కల్పించడానికి, లింగ వివక్షను రూపుమాపడానికి, మహిళా సాధికారత కోసం పోరాటం అనేవి బాలికల దినోత్సవం లక్ష్యాలుగా తెలిపారు. అమ్మాయిల పట్ల వివక్షకు తావు లేకుండా ప్రతి ఒక్కరు కృషి చేసినప్పుడే, ఆడ మగ మధ్య వ్యత్యాసాలు తొలగిపోతాయి అని తెలిపారు. ఆడపిల్లలను ప్రోత్సహించడంతోపాటు బాలిక హక్కుల కోసం ప్రతి ఒక్కరూ తమవంతుగా సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాఠశాలలలో ఆడపిల్లల అవసరాల కనీస సౌకర్యాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నాల్సా (బాధితుల పరిహార పథకం) గురించి సవివరంగా వివరించారు.

## బయ్యారంలో గిరిజన చట్టాల పేరుతో గిరిజనేతరులపై బ్లాక్ మెయిలింగ్

**- వాట్సప్ గ్రూపులలో ఆడియో,మెస్సేజ్ ల హల్చల్,చరవాణీలలో బెదిరింపులు దూషణలు..**

**- ఠాణాకు చేరిన పంచయితీ .. - పోలీసు అధికారులు ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ - శృతి మించితే ఎంతటి వారైనా..చట్ట పరమైన చర్యలు తప్పవు: సిఐ కోట బాబురావు**



**పిసిడబ్ల్యూ ప్రతినిధి/బయ్యారం:** ప్రశాంతంగా ఉన్న బయ్యారంలో కొంత మంది గిరిజనులు పోటా పోటిగా వారి సంఘాల పేరుతో గిరిజనేతరులను ప్రభుత్వ భూముల పేరుతో ఎల్.టి.ఆర్ కేసుల పేరుతో భయ బ్రాంతులకు గురి చేసుకోవడం, విమర్శలు ఒకరిపై ఒకరు, మండల వాట్సప్ గ్రూపులలో మెస్సేజ్ లు చేసుకుంటూ , ఒకరిపై ఒకరు స్తానిక పోలీసు స్టేసన్ లో మంగళవారం పిర్యాదుల వరకు వెళ్లింది. దీనిపై బయ్యారం సిఐ బాబురావు ఇరువు వర్గాలను ఠాణాకు పిలిపంచి కౌన్సింలింగ్ నిర్వహించారు .ఈ సందర్బంగా సిఐ రియల్ ఎస్టేట్ భూములు కొనుగోలు చేసిన,అమ్మకానికి పాల్పడిన వారి మద్య ఏమైనా ఉంటే లీగల్ సమస్యలు వారే పరిష్కరించుకుంటారు.భూసమస్యలపై మూడో వారి ప్రమేయం ఉండకూడదు , పిర్యాదులు ఉన్నా అధికారులు పట్టించుకోవల్సిన అవసరం లేదని, అధికారులకు పిర్యాదుల పేరుతో బ్లాక్ మెయిలింగ్లకు పాల్పడ కూడదని హెచ్చరించారు. గిరిజన చట్టాల పేరుతో కొంత మంది గిరిజనులు, గిరజనేతరులు రియల్టర్లు తెరచాటున ఉండి వారిని ఉసిగొలిపి , వారి గ్రామాలలో రాబోయే గ్రామ పంచాయతి ఎన్నికల కోసం,ఇప్పటి నుండే గిరిజన నాయకులు మండల గిరిజనేతరులలో అభద్రతా బావంపై నెట్టే విదంగా చర్యలు చేపడుతూ ఎవరికి వారే నాయకులుగా చలామణి కావడానికి గిరజనేతరులను మచ్చిక చేసుకునేందుకు ప్లాన్ లు చేస్తున్నట్లు మా దృష్టి కి వచ్చినట్లు సిఐ తెలిపారు.గతంలో ఇలాంటి చర్యలకు పాల్పడిన వ్యక్తులను గమనించి అప్పటి పోలీసు అధికారులు వారిపై రౌడీ షీటర్లు కేసులు ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా గిరిజన నాయకులు మండలంలో ప్రశాంత వాతావరణం ఉండే విదంగా సహకరించాలని కోరారు.లేనిఎడల ఎంతటి వారైనా చర్యలు తప్పవని తెలిపారు.

## ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రజల ప్రాణాలను కాపాడటంలో ఎన్డీఆర్ఎఫ్ సేవలు ఎంతో గొప్పవి

**- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ**

**పిసిడబ్ల్యూ న్యూస్/హన్మకొండ జిల్లా స్టాపర్:** ప్రకృతి విపత్తులు, అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడటంలో ఎన్డీఆర్ఎఫ్ సేవలు ఎంతో గొప్పవని, నిజంగా అభినందనీయమని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జాతీయ విపత్తు స్పందన దళం ( నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) హైదరాబాద్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం మాక్ డ్రిల్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా రేడియేషన్ ప్రమాదాలు సంభవించినప్పుడు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం ఏ విధంగా రక్షిస్తారనే వివరాలను ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ గౌతమ్ కుమార్ వివరించారు. రేడియేషన్ ప్రమాదం సంభవించిన ప్రాంతంలో వ్యాప్తిని అరికట్టేందుకు ఎన్టీఆర్ఎఫ్ బృందం ప్రత్యేకమైన దుస్తులు, మాస్కులు ధరించి రక్షణ చర్యలు చేపడతారనే విషయాలను ప్రత్యక్షంగా ఎన్టీఆర్ఎఫ్ బృందం మాక్ డ్రిల్ ద్వారా వివరించారు. రేడియేషన్ ప్రమాదం సంభవించిన ప్రాంతంలో బాధితులను అంబులెన్స్ ద్వారా ఏ విధంగా తరలిస్తారో ప్రత్యేకంగా ప్రదర్శన చేశారు. ఫైరింజన్ ద్వారా ప్రమాద ప్రాంతంలో ఏ విధమైన చర్యలు చేపడతారనే విషయాన్ని డెమో ద్వారా తెలియజేశారు. అనంతరం హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ మాట్లాడుతూ విపత్తుల సంభవించిన ప్రాంతంలో తక్కువ సమయంలో విపత్కర పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు, ప్రజల ప్రాణాలను కాపాడటంలో ఎన్డీఆర్ఎఫ్ బృందం సేవలు ఉన్నతమైనవని అన్నారు. భూకంపాలు, తుఫానులు, ఇతర విపత్తులు సంభవించినప్పుడు ఎన్డీఆర్ఎఫ్ బృందం ఏ విధంగా స్పందిస్తుందనే విషయాన్ని కళ్లకు కట్టినట్లు చూపించారని అన్నారు. ఈ సందర్భంగా ఎన్డిఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ మాట్లాడుతూ కెమికల్ రేడియేషన్ ప్రమాదాలు సంభవించినప్పుడు ఎన్డీఆర్ఎఫ్ బృందం ఏ విధంగా రక్షణ చర్యలు చేపడుతుందనే విషయాన్ని మాక్ డ్రిల్ ద్వారా వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వై.వి గణేష్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎం.భగవాన్ రెడ్డి, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి కె. జయపాల్ రెడ్డి, ఫైర్ ఆఫీసర్ ఎ. నాగరాజు, మెడికల్ సిబ్బంది, పాల్గొన్నారు.



# రైతు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపి

**- ఈనెల 2న రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**

**- ఎఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు**




**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/ఖమ్మం :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల వేదిక ఇచ్చిన పలుపులో భాగంగా ఈనెల 26న ఖమ్మంలో వాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు పోగం హేమంతరావు తెలిపారు. మంగళవారం బైపాస్ రోడ్డులోని గిరిప్రసాద్ భవన్లో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు అధ్యక్షతన జరిగిన కార్మిక, రైతు సంఘాల సంయుక్త సమావేశంలో బాగం హేమంతరావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా రైతు సంఘాలు దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 16వ గ్రామీణ బంద్ కు పిలుపునిచ్చాయన్నారు. గ్రామీణ బంద్ జిల్లాలో విజయవంతం చేయడానికి కరపత్రాలను విస్తృతంగా ఇంటింటికి పంపిణీ చేసి కేంద్రంలోని బీజేపీ పాలకుల అసలు నైజాన్ని ప్రజలకు వివరించడానికి కార్యక్రమాలను రూపొందించాలన్నారు. రైతు ఉద్యమ సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలైన పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం, రుణమాఫీ చట్టం. విద్యుత్ సవరణ బిల్లులను ఉపసంహరించడం తదితర హామీలను నేటికీ అమలు చేయకుండా నిర్లక్ష్యానికి పాల్పడుతున్న కేంద్ర పాలకులను ఓడించేందుకు రైతులు, కార్మిక సంఘాలు కృషి చేయాలన్నాడు. రైతులు, కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను పరిష్కరించకుండా దృష్టి మళ్లించడంలో భాగంగా బాల రాముని ప్రతిష్టాపన పేరుతో సుక్కపెడుతుందన్నారు. బిపి పాలకులు మతాన్ని రాజకీయానికి జోడించి హిందుత్వ విధానాన్ని ముందుకు తీసుకెళ్లడం ద్వారా మెజార్టీ హిందువుల ఓట్లు పొందడానికి చేస్తున్న కుతంత్రంగా బాగం అభివర్ణించారు. కేంద్రంలోని బీని పాలకులను ఓడించడంలో భాగంగా ప్రజలను చైతన్యవంతం చేయడానికి ఈనెల 25న జిల్లా కేంద్రమైన ఖమ్మంలో రైతులు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. నయాబజార్ కళాశాల నుంచి శ్రీశ్రీ సర్కిల్ వరకు ఈ ర్యాలీ నిర్వహించనున్నట్లు బాగం తెలిపారు. ఈ ర్యాలీలో రైతు సోదరులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు, నాయకులు ఎస్కె మీరా, కూచిపూడి మధు, ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర కార్యదరి రాయల చంద్రశేఖర్రావు, ఆవుల వెంకటేశ్వర్లు, మలీదు నాగేశ్వరరావు, ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి మురళి, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు కొత్తా సీతారాములు, ఏఐటియూసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ తోట రామాంజనేయులు, ఇఫ్ట్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరెడ్డి, జి.రామయ్య, బీర్ టియు జిల్లా అధ్యక్షులు ఎన్క పాషా, కార్యదర్శి కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పగిడిపల్లి ఏసు, తాటి వెంకటేశ్వరరావు, మారబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి కోసం అన్నను నరికిన తమ్ముడు...

**- బంధాలు, బంధుత్వాలు లేవు ఆస్తులే ముఖ్యం...**

**- ఆస్తి కోసం రక్త సంబంధాన్ని కడ తేర్చాలని చూసిన తమ్ముడు ఆయన సుపుత్రులు....**



**పిసిడబ్ల్యు జిల్లా ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని సమితి సింగారం వద్ద నివాసముంటున్న బల్లెం వెంకటేశ్వర్లు తండ్రి ధర్మయ్య 63,ఇతనికి సొంత గ్రామమైన పాల్వంచ మండలంలోని దంతెలబోర ఎస్ సి కాలనీలో తన సొంత ఇంటి స్థలం కోసం వెళ్లగా పక్కన నివాసముంటున్న ఇతని తమ్ముడు బల్లెం చిన్న వెంకటేశ్వర్లు ,ఆయన కొడుకులు గౌతం, సతీష్ ముగ్గురు కలిసి నువ్వెందుకు వచ్చావురా నీకేంటి సంబంధం అంటూ గొడవ పెట్టుకుంటూ ప్రక్కనే ఉన్న గొడ్డలితో ఇద్దరు కొడుకులు కింద పడేస్తే తండ్రి చేతిని కాలుపై నరకడంతో నరాలు కట్టే ఏడుస్తూ ఉన్నా కూడా సొంత అన్నానే కనికరం లేకుండా రక్తమడుగులోనే వదిలేసి వెళ్లిన సంఘటన దంతెల బోర ఎస్సీ కాలనీలోచోటు చేసుకుంది.రక్తం మడుగులో ఉన్న అతనిని గ్రామస్తులు గమనించి హుటాహుటిగా గాయాలైన వెంకటేశ్వర్లను పాల్వంచ గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పటంతో హైదరాబాద్ తరలించారు.సొంత అన్ననే గొడ్డలితో నరికిన తమ్ముడు కుటుంబాన్ని చూసి గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గాయాల పాలైన వెంకటేశ్వర్లు ఆర్తనాదాలు ఎస్సీ కాలనీ మొత్తం చెల్లించేలా చేసింది. మానవత్వాన్ని మరిచి కేవలం ఆస్తులు అంతస్తులు డబ్బుల కోసమే బంధాలు బంధుత్వాలు తెగిపోతున్నాయి అంటూ ప్రజల విషాదంలో ఉన్నారు.రక్త సంబంధాన్ని సైతం లెక్కచేయకుండా గొడ్డలితో నరికి తమ్ముడ్ని చూసి ఈ రోజుల్లో అన్నదమ్ములకే అనుబంధం లేదని రక్త సంబంధాలు డబ్బు ముందు పనికిరాని ఈ సంఘటనతో తేడాతెలమైంది.కేస్ ఫైల్ చేసి పాల్వంచ పోలీసులు విచారణ చేపట్టారు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతూ, హాస్పటల్లో వైద్య ఖర్చులు మొత్తం నిందితులే చెల్లించే విధంగా చూడాలని పోలీసులను కోరుతున్న బాధితులు.

## ఆర్‌పిఐ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



**పిసిడబ్ల్యూ న్యూస్/హన్మకొండ జిల్లా:** ఈ నెల 28న హన్మకొండ జిల్లా కేంద్రం రాంనగర్‌లోని నవతరంగాలు పత్రిక కార్యాలయంలో జరుగు రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆర్ పి ఐ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త జన్ను సాంబయ్య పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతరావు పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదుల మీద నడుస్తున్న రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర సదస్సుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేసి బహుజన రాజ్య స్థాపనలో బాగం కావాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం హన్మకొండ జిల్లా కేంద్రం ఎన్ జి ఓ కాలనీలోని పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర సదస్సు కరపత్రం విడుదల చేసి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ తెలంగాణ పార్టీని గ్రామస్థాయి నుండి పునర్నిర్మాణం చేసి ప్రజలకు పూలే, అంబేద్కర్, బొజ్జా తారకం సిద్ధాంతాలను, ఆశయాలను బోధించి ప్రజలను చైతన్యం చేసి బహుజన రాజ్య స్థాపన చేస్తామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన ప్రజా సమస్యలను ఎజెండాగా రూపొందించుకుని ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టి విద్య, ఆరోగ్య, ఆర్థిక ఉద్యోగ, ఉపాధి కల్పనతో పాటు సొంత ఇల్లు, స్థలం లేని ప్రతి కుటుంబానికి మూడు గుంటల ఇంటి స్థలం సాధించడం, ఆయా రంగాలలో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడమే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ తెలంగాణ లక్ష్యంగా ముందుకు పోతుందని తెలిపారు. నూతన రాష్ట్ర, జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అంబేద్కర్ వాదులను, అభ్యుదయ వాదులను, సీనియర్ నాయకులను ఏకం చేసి ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక రాజకీయ విశ్లేషకులు సాయిని నరేందర్, సింగారపు అరుణ, సీనియర్ న్యాయవాది మైదాం జైపాల్, న్యాయవాదులు రాచకొండ ప్రవీణ్ కుమార్, భవాని ప్రసాద్, కూనూరు రంజిత్ గౌడ్, అన్వేష్, సాంబశివరాజు, సాగర్, రాజు, గణేష్, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, బుర్రి సాంబలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు గిరిజన సంఘం జిల్లా నాయకులు వినతి



**పిసిడబ్ల్యు న్యూస్/కురవి:** బలపాల శివారు లింగ్యా తండ (బి) గ్రామపంచాయతీ లో గత ప్రభుత్వాలు, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించారని వారికి మాత్రం హద్దులు చూపించలేదని, ఈ ప్రభుత్వం అయినా లింగ్యా తండ (బి) లో ఉన్న భూ లబ్ధిదారులను హద్దులు చూపించి పేదలు అయినటువంటి గిరిజనులకు ఇళ్ల పట్టాల తోపాటు స్థలాలకు హద్దులు చూపించాలని వారు ఎమ్మెల్యే వినతిపత్రం అందజేయడం జరిగింది. గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వమైనా ఇళ్ల స్థలాలకు హద్దులు చూపించాలని వారు ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ న్యాయమైన డిమాండ్ ను వెంటనే పరిష్కారం చేస్తామని సంబంధించిన అధికారులకు సమాచారం అందించి మీ సమస్యను పరిష్కారం చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు మలోతు రమేష్ నాయక్, వీరన్న,తండ పెద్దలు మాలోతు బాలకృష్ణ నాయక్, స్వామి నాయక్, సురేష్ నాయక్, లచ్చిరాం, తదితరులు పాల్గొన్నారు.

## నిండు మనస్సుతో "అక్షరాల తోవ"కు ఆర్థిక చేయూత

**- సాహితీ కథల పుస్తక ముద్రణకు వైవి ఆర్థిక సహాయం - తెలుగు రాష్ట్రాలలో సుప్రసిద్ధ సాహితీ సంస్థగా మన్ననలను అందుకుంటున్న "అక్షరాల తోవ"**




**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/ఖమ్మం:** తెలుగు రాష్ట్రాలలో సుప్రసిద్ధ సాహితీ సంస్థగా మన్ననలను అందుకుంటున్న "అక్షరాల తోవ" ఆరవ వార్షికోత్సవం సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథలు, వారం వారం నిర్వహించిన కవితల పోటీలలో ఉత్తమంగా ఎంపికైన కథలు, కవితల పుస్తక ముద్రణకు ప్రముఖ సేవా తత్పరులు, ఉపాధ్యాయులు యలమద్ది వెంకటేశ్వర్లు(వై.వి) ఆర్థిక సాయం అందించారు. అడగగానే సహృదయంతో స్పందించి 15 వేల రూపాయలను చెక్కును మంగళవారం సాహితీ సంస్థ బాధ్యులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ళ ఉపేందర్ లకు అందించారు. ఈ సందర్భంగా "అక్షరాల తోవ" బాధ్యులు నామా పురుషోత్తం మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు వైవి దాతృత్వాన్ని అనేకసార్లు విన్నామని, నేడు మాకు చేసిన సహాయంతో స్వయంగా చూశామన్నారు. వారికి సాహిత్యం మీద ఉన్న అభిలాష, ప్రోత్సాహాన్ని తమ సంస్థ ఎన్నటికీ మర్చిపోదన్నారు. వారికి తమ సంస్థతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాహితీవేత్తలు అందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం వై.వి మాట్లాడుతూ... తాను కథలు, కవితలు రాయలేనని, రాసేవాళ్లంటే ఎనలేని ఇష్టమని అన్నారు. 'అక్షరాల తోవ' చేస్తున్న సాహితీ సేవ గురించి తెలుసుకుని వారు అడగగానే నిండు మనసుతో ఆర్థిక సహాయం చేయాలనిపించి చేయూతని అందించ గలిగినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్సి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ రావు, సయ్యద్ షఫీ, ఉరిమళ్ళ సునంద, పునాటి వెంకటేశ్వర్లు, హెచ్. నారాయణరావు, సోలా శ్రీనివాసరావు, ఉస్మాన్ అలీ, రమేష్, బ్రహ్మం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించేలా చర్యలు చేపట్టాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ సీక్తా పట్నాయక్**



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం కాజీపేట మండలం కడిపికొండ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ పాఠశాల విద్యార్థులకు స్లిప్పు టెస్టులను నిర్వహించగా విద్యార్థుల మార్కుల ప్రగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి సిలబస్ విద్యార్థులకు ఏ విధంగా పరీక్షలు నిర్వహిస్తున్నారనే వివరాలను స్థానిక ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థి తనకు తానే సొంతంగా చదివి ఉత్తమ మార్కులు సాధించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ హై, స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బల్మూర్‌కు శుభాకాంక్షలు



**పిసిడబ్ల్యూ న్యూస్/నడికూడ:** ఎమ్మెల్సీగా ఎన్నికైన ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ ను మండలంలోని ముస్త్యాల పల్లె గ్రామానికి చెందిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి కసుబోజుల వేణు చారి హైదరాబాదులోని ఎమ్మెల్సీ నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతిఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలి..

**- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి**




**పీసీడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఎన్ సిసి 10 (టి) బి ఎన్ ఎల్ బి సి వరంగల్ ఆధ్వర్యంలో లాల్ బహదూర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఎం.ఎల్.సి పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ సిసి 10 (టి) బి ఎన్ ఎల్ బి సి వరంగల్ టీం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిని పుష్పవచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటు మన హక్కు అని, ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని, ఓటు పట్ల ప్రజలకు అవగాహన కల్పించి దాని ప్రత్యేకతను వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సిసి 10 (టి) బిఎన్ఎల్ బిసి వరంగల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులును పరామర్శించిన కురవి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు



**పిసిడబ్ల్యు న్యూస్/మహబూబాబాద్ జిల్లా:** సీరోలు మండల సీనియర్ నాయకులు సీరోలు ఎంపీటీసీ బోజ్యనాయక్ ను ఇటీవల శస్త్ర చికిత్స జరగగా వారిని కురవి మండల బిఆర్ఎస్.పార్టీ అద్యక్షులు తోట లాలయ్య పరామర్శించారు.వారి వెంట బి.అర్.ఎస్ సీరొలు మండల సీనియర్ నాయకులు తోట.రమేష్,మహబూబాబాద్ జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మక్కల.వెంకన్న,మండల ఉపాధ్యక్షుడు మక్క.గోపన్న, మోదుగులగూడెం అధ్యక్షులు గాడిపల్లి. రాములు,రైతు కో కన్వీనర్ బానోత్. దేవేందర్ , సీరోలు నాయకులు మల్లయ్య,వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్లపల్లి ఎస్ఐ మాధవ్ గౌడ్ చేతులమీదుగా మన ఊరు పోతుగల్లు ఆడియో ఆవిష్కరణ




**పిసిడబ్ల్యు న్యూస్/మొగులపల్లి:** మొగులపల్లి మండలం పోతుగల్లు గ్రామం మీద ప్రేమతో మన ఇప్పలపల్లి ముద్దు బిడ్డ రచయిత శ్రీపతి రాము గౌడ్ రాసిన మన ఊరు పోతు గాళ్లు పాట సిడి ఆవిష్కరణకు ముఖ్య అతిగా హాజరైన మొగుళ్లపల్లి ఎస్ఐ మాధవ్ గౌడ్, గ్రామ సర్పంచ్ నరేడ్ల రమాదేవి తిరుపతి ఉప సర్పంచ్ అరెల్లి తిరుపతమ్మ వీరన్న మాజీ సర్పంచ్ బొల్లపల్లి వీరన్న మిట్టపల్లి మిత్ర మండ లి వ్యవస్థపాక అధ్యక్షులు పుల్ల సతీష్ కుమార్ రచయిత శ్రీపతి రాము నిర్మాతఎలాగేటి తిరుపతి మిట్టపల్లి మిత్ర మండలి కళాకారులూ డప్పు సత్తి కుమ్మరి రాజేందర్ బుర్ర సాగర్ మిట్టపల్లి బాలు కల్లేపల్లి సత్తి అరెల్లి తిరుపతి రేణుకుంట్ల పైడివార్డ్ మెంబర్స్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి...



**పిసి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/కామారెడ్డి జిల్లా:** పిట్లం మండల కేంద్రంలో మంగళవారం సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాట్లాడుతూ స్వాతంత్ర్య భారతావని లక్ష్యంగా పోరాడి దేశం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కోట రాజులు,బొడ్ల రాజు,గంగ మల్లన్న,అశోక్ రాజ్,ఉడుగుల రాము,ప్రమోద్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల భద్రత - మన బాధ్యత



**పిసిడబ్ల్యూ న్యూస్/కరీంనగర్:** తల్లిదండ్రుల బాగ స్వామ్యంతో ఆర్థిక సహాయం ద్వారా నూతన జిరాక్స్ మిషన్ ప్రారంభించి ప్రిన్సిపాల్‌కి బహూకరించిన తల్లిదండ్రుల నాయకులు. అలుగునూర్-కరీంనగర్‌లో చదివిస్తున్నటువంటి విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం గురుకులాలను చదువుకుంటున్న తమ బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేయడానికి స్కూల్, కాలేజీ విద్యార్థుల తల్లిదండ్రులు , అధ్యాపకుల ప్రోత్సాహంతో గత రెండు సంవత్సరాల క్రితం సుమారు ఆరు లక్షల రూపాయల వ్యయంతో స్కూల్ బిల్డింగ్ కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా కలర్స్ వేయించడం , బిల్డింగ్ డోర్లు, కిటికీలు రిపేర్ చేయడం జరిగింది.నేడు తల్లిదండ్రుల నాయకుల ప్రోత్సాహంతో సుమారు 75 వేల విలువ చేసే నూతన జిరాక్స్ మిషన్ కొనుగోలు చేసి స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్ దేవేందర్ రెడ్డి కి అందజేశారని తెలిపారు.అట్టి జీరాక్స్ మిషన్ మిషన్ ద్వారా గురుకులాల పిల్లలు వార్షిక పరీక్షలు దగ్గర పడడంతో ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించడానికి జిరాక్స్ మిషన్ లేక ఇబ్బంది పడడంతో అట్టి విషయాన్ని ప్రిన్సిపాల్ దేవేందర్ రెడ్డి తల్లిదండ్రుల కమిటీ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన తల్లిదండ్రులందరూ వారికి తోచినంత ఆర్థిక సహాయాన్ని అందజేయడం సంతోషకరం.భవిష్యత్తులో కూడా తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి తల్లిదండ్రులు కూడా భాగస్వాములై గురుకులాలను మరింతగా గొప్ప స్థాయికి తీసుకు వెళ్లే విధంగా తోడ్పడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్, కళాశాల కమిటీ చైర్మన్ గడప రాజు, చాతల్ల సదానందం అంబాల ప్రభాకర్ (ప్రభు) కోశాధికారి రాజేందర్ బొమ్మ కంటి నాగరాజు గంగాధర లక్ష్మణ్ గుంపుల సారయ్య సిరిమల మదన్మోహన్ జిల్లా పల్లి లక్ష్మణ్ చామనపల్లి రఘుపతి బొజ్జ కోటిలింగం సంపత్ కుమార్. సంపత్. సముద్రాల సరిత అంకం నరేష్ కుమార్ కొలిపాక మల్లేశం లాడే రూప గొట్టేముక్కల అర్చన పత్రి రమాదేవి స్కూల్, కాలేజ్ పేరెంట్స్ కమిటీ అల్లునూర్ - కరీంనగర్ పాల్గొన్నారు.

## రెండు మండలాల సమస్యల పరిష్కరించండి

### ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్‌కు విన్నపం

**పిసిడబ్ల్యూ ప్రతినిధి/గార్ల:** గార్ల,డోర్నకల్ మండలాలకు అనేక సంవత్సరాలుగా పెండింగులో ఉన్నటువంటి రోడ్లు, చెక్ డాములు, హై లెవెల్ బ్రిడ్జి, జీవన్జి పల్లి నుండి దుబ్బ తండ వైపు రోడ్డు, మరియు చెక్ డాం సౌకర్యం, రాంపురం మద్దివంచ గొల్ల చర్ల, కురవి వైపు రోడ్డు సౌకర్యాలు,గార్ల రాంపురం యేటి పై పెండింగ్ లో ఉన్నటు వంటి హై లేవల్ బ్రిడ్జి, సీతారాం ప్రాజెక్టు రైతుల భూమి పెండింగ్ లో ఉన్నటు వంటి బిల్లులు, బుద్ధారం ఏరియా కు డోర్నకల్ కు కలిపి ఉన్నటువంటి రోడ్ల సౌకర్యాలుపై,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గార్ల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రావూరి వెంకట్రామయ్య ఆధ్వర్యంలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ రామచందర్ నాయక్, వివరాలు తెలిపి వినతి పత్రం సమర్పించారు. వెంటనే ఎమ్మెల్యే రామచంద్రనాయక్ స్పందించి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, దావూరి వెంకట్రామయ్య పెద్దలు మోహన్ రావు, గార్ల రైతులు, రాజకీయ పుర ప్రముఖులు, ఎప్పుడు తన వెన్నంటి వెంటే ఉన్నటువంటి వాళ్ళు కలిసి విషయాలు తన దృష్టికి తీసుకు వచ్చినందున, స్థానిక ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, సలహాలతో వరంగల్ ఖమ్మం జిల్లాల మంత్రి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుక వెళ్లి గార్ల- డోర్నకల్ మధ్యన ఉన్నటు వంటి సంబంధాలు మెరుగుపరుచుట కొరకు అన్ని రకాల అభివృద్ధి సమస్యల కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సానుకూలంగా స్పందించినందుకు డోర్నకల్ ఎమ్మెల్యేకు రావూరి వెంకట్రామయ్య కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలు తెలిపారు.

## భారత్ జోడో యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వరంగల్ వర్ధన్నపేట నియోజవర్గం 43వ డివిజన్ లో రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర పురస్కరించుకొని వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి చింత ప్రవీణ్ కుమార్(ఎన్నారై)ఆదేశాల మేరకు భారత్ జోడో న్యాయ్ యాత్ర వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి చింత ప్రకాష్, చింత రాజు, జన్ను లక్ష్మణ్, కొమురెల్లి యాదవ్, కన్నాల రవికుమార్, మంద సతీష్, గాదె నవీన్, వేల్పుగొండ కమల్(అమ్ము ),గాదె మహేష్, పోలేపాక డాన్, తదితరులు పాల్గొన్నారు.



# ‘గేమ్ చేంజింగ్’ అయితే బాగుండు వేమో!?

**- రెండు నియోజకవర్గాల పై విశ్లేషణ**
**- ఆ పార్టీ అనుమాయులదే పోస్టుమార్టం!**





**పిసిడబ్ల్యూ న్యూస్/పరకాల:** పరకాల, భూపాలపల్లి నియోజక వర్గాల్లో పార్టీ ఓటమి పట్ల బీఆర్ఎస్ వర్గీయులు విశ్లేషించు కుంటున్నారు. గేమ్ చేంజింగ్ అయితే బాగుండువేమోనని చర్చించుకుంటున్నారు. పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లో ఆ పార్టీ పరాజయం పొందడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు జరిగిన లోపాల పట్ల విమర్శలు చేసుకుంటున్నారు. పరకాల నుంచి గండ్ర వెంకటరమణ రెడ్డి, భూపాలపల్లి నుంచి చల్లా ధర్మారెడ్డి బరిలో నిలిస్తే విజయం సాధించే వారిని అనుకుంటున్నారు. ఎందుకంటే పరకాల గ్రామానికి చెందిన గండ్ర వెంకట రమణారెడ్డి, శాయంపేట మండలం ప్రగతి సింగారం చల్లా ధర్మారెడ్డి ప్రస్తుతం భూపాల్ పల్లి నియోజకవర్గం కావడం గమనార్హం. వారిద్దరూ అదిలీ బదిలీ అయితే రెండు స్థానాలు కూడా బిఆర్ఎస్ కు దక్కేవని పార్టీ అనుమాయులు గుసగుసలాడుకుంటున్నారు. ఎందుకంటే పరకాలలో ప్రగల్బాలు పలికి పనులకు పాతర పెట్టిన ఘనత ధర్మారెడ్డి కాగా, భూపాలపల్లి లో ఆనాటి స్పీకర్ చేసిన శంకుస్థాపన పనులు కూడా పూర్తి కాకపోవడం గమనార్హం. అయితే రమణారెడ్డి, ధర్మారెడ్డి హయాంలో మండలాలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే స్థాయిలో విర్రవీగడం జనాల్లో వ్యతిరేకతను తీసుకువచ్చింది. ఇక్కడ పరకాలలో బతుకమ్మ మీద నుంచి కారు నడిపించడం, దళితులను తూలనాడే విధంగా వ్యవహరించడం వ్యతిరేకతను సృష్టించింది. కర్ణుడి చావుకు వంద కారణాలు అన్న చందంగా రెండు నియోజకవర్గాల్లో పార్టీ పతనానికి నాంది అయిందని ఆ పార్టీ అనుమాయులు చర్చించుకోవడం ఇక్కడ ప్రధాన అంశంగా మారింది. రాబోయే పార్లమెంట్ ఎన్నికలతో ఆ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారబోతుందని ఆ పార్టీ అనుమాయులు, అనుచరులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో పలువురు జనాలు తథాస్తు అంటున్నారు.

## ఈఎస్ఎంఎస్,ఎలక్షన్ సీజర్ మేనేజ్ మెంట్ సిస్టం, యాప్‌పై కేంద్ర ఎన్నికల సంఘం అవగాహన

**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** ఈఎస్ఎంఎస్, ఎలక్షన్ సీజర్ మేనేజ్ మెంట్ సిస్టం, యాప్ పై కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో దక్షిణాది రాష్ట్రాల చీఫ్ ఎలక్షన్ కమిషనర్లు, ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, నోడల్ అధికారులకు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం అధికారి సంతోష్ ప్రతారియా.. గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఈఎస్ఎంఎస్ యాప్ డౌన్లోడ్, లాగిన్ అయ్యే విధానం పై వివరించారు. ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే సామగ్రిని పట్టుకొని ఆ వివరాలు ఈఎస్ఎంఎస్ యాప్ లో అప్లోడ్ చేసే విధానం, వాహనాలను తనిఖీ చేసే పద్ధతిపై జిల్లాలోని ఫ్లయింగ్ స్క్వాడ్, సర్విలెన్స్ స్టాటిస్టికల్ టీమ్( ఎఫ్ఎస్/ ఎస్ఎస్ టీ) అధికారులకు తెలిపారు. అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు పలు సందేహాలను నివృత్తి చేశారు. వీడియో కాన్ఫరెన్స్ హనుమకొండ జిల్లా నుండి జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్ , నోడల్ ఆఫీసర్స్ ఏ. ఈ .ఆర్ వో లు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలకు పలు సూచనలు చేస్తూ ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి లిస్టు చూసుకొని గత ఎన్నికలలో పనిచేసిన వారు కొత్తగా ఎవరైనా తీసుకున్నారా తీసుకుంటే వారికి లాగిన్ పాస్వర్డు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శిక్త పట్నాయక్, అదనపు జిల్లా కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఏఈఆర్వోలు ఫ్లయింగ్ స్క్వాడ్, సర్విలెన్స్ స్టాటిస్టికల్ టీమ్( ఎఫ్ఎస్/ఎస్ఎస్ టీ ) తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులు కష్టపడి చదవాలి...!: డోర్నకల్ ఎమ్మెల్యే

**పిసిడబ్ల్యూ న్యూస్/సీరోల్:** మండలం కోత్తూరు (సి) గ్రామం లో గిరిజన సామాజిక వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోత్ కిషన్ నాయక్ అధ్వర్యంలో తన కూతురు గుగులోత్ అర్చన జ్ఞాపకార్థం జడ్పి హెచ్ ఎస్ కోత్తూరు (సి) గ్రామం లో చదువుతున్న బాల బాలికలకు స్టడీ మెటీరియల్స్ తో పాటు మహనీయుల జీవిత చరిత్రల పుస్తకాలు పూలే, అంబేడ్కర్,నారాయణ గురు,సాహు మహారాజ్, సావిత్రిబాయి పూలే జీవితచరిత్ర ల పుస్తకాలను కిషన్ నాయక్ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామ చంద్రునాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు అనంతరం రామచంద్రు నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు గా కిషన్ నాయక్ ఉంటూ సామాజిక సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయం అన్నారు.అలాగే మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలను కూడా అందించడం హర్షణీయం అని కొనియాడారు. అంబేద్కర్, పూలే స్ఫూర్తి తో ముందుకు సాగాలని కోరారు.విద్యార్థులు కష్టపడి 20 సంవత్సరాలు చదివితే తరువాత 80 సంవత్సరాలు హాయిగా జీవించొచ్చు అని విద్యార్థులకు సూచించారు... కార్యక్రమం లో క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న, బెల్లయ్య నాయక్,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్, గ్రామ సర్పంచ్ యనాల గంగాధర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిల్ల పీరయ్య . సీరోలు మండల నాయకులు మలిశెట్టి వేణు.అడ్వకేట్ కొప్పుల రమేష్ ,గ్రామస్తులు చిప్పరపల్లి వెంకన్న,పగడాల క్రిష్ణారెడ్డి, మలిశెట్టి బక్కయ్య.చిప్పరపల్లి మల్సూర్, బాదవత్ మంగిలాల్ విద్యార్థిని. విద్యార్థుల తలిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్య సేవల కోసం వచ్చే ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్య సేవల కోసం వచ్చే ప్రజలకు ఉత్తమ సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం కడిపికొండ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డులను, మెడికల్ స్టోర్, ప్రసవాల గది, పేషెంట్ వార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది వివరాలతో పాటు మాత శిశు సంరక్షణ కార్యక్రమాలు, ఆరోగ్య కేంద్రానికి ఎంతమంది వస్తున్నారని, వివరాలను వైద్యులు, సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక వైద్యులు, సిబ్బందికి సూచించారు. మందుల గడువు తేదీని గమనించి ఇవ్వాలన్నారు. కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థితిగతులపై నివేదికను అందజేయాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావును కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కాజీపేట తహశీల్దార్ బావ్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి జారిపడిన గీతా కార్మికుడు



**పిసిడబ్ల్యూ న్యూస్/నడికూడ:** మండలంలోని రాయపర్తికు చెందిన బండి రఘుపతి వయస్సు45 సం.లు మంగళవారం రోజున గాలి బాగా వేయడం వల్ల తాటి చెట్టు పైనుండి రెండు చేతులతో చెట్టును పట్టు కొని జారుకుంటూ పడడం జరిగింది. స్థానికంగా ఉన్న కరంగుల వెంకటేశ్వర గౌడ్, మర్క అనిల్, అల్లం నాగరాజు, కందికొండ కృష్ణకర్ మరియు కళ్ళు తాగుతున్న వారు వచ్చి లేపి చికిత్స కోసం పరకాలకు తరలించారు.

## ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ సంఘీభావ దినోత్సవం




**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** హనుమకొండ సుబేదార్ లోని ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సంఘీభావ దినోత్సవం నిర్వహించారు. ఈ సంధర్భంగా వనం మహిళా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సంధర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎఫ్ ఎం ఎం సాంఘీక సేవా సంస్థ వనం మహిళా సహకార సంఘం సేవలు అద్వీతనీయమని అన్నారు. స్వచ్ఛందంగా హెల్త్ క్యాంపులు పెడుతూ, నిరుపేద మహిళలకు నిరంతరంగా సేవలు అందించడం చాలా హర్షణీయమని అన్నారు. ఇలాంటి సేవలు మరింతగా చేస్తూ మీ సంస్థ ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎం ఎం నిర్వాకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.